మా అక్షరాలు - నిజాల నిప్పు కణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 212 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



# హర్యానాలో బీజేపీ హాట్రిక్

- 48 స్థానాలలో బీజేపీ గెలుపు - 37 సీట్లు కైవసం చేసుకున్న ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్
- ఐఎన్ఎల్డీ రెండు స్థానాల్లో, ఇతరులు మూడు స్థానాల్లో విజయం



చండీగఢ్ (ప్రజా మంటలు): హరియాణాలో మరోసారి కమలం విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ముచ్చటగా మూడోసారి అధికారాన్ని చేజిక్కుంచుకుంది. మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు గానూ 48 స్థానాలు గెలుచుకొని బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ 37 సీట్లు కైవసం చేసుకుంది. ఐఎన్ఎల్డీ రెండు స్థానాల్లో, ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతానే తెరవలేదు. కౌంటింగ్ ఆరంభంలో ముందంజలో ఉన్న కాంగ్రెస్, కొద్దిసేపటికే రెండో స్థానానికే పరిమితమైంది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కానీ ఫలితాలు మొత్తం తారుమారు అయ్యాయి. పదేళ్ల పాలనలో బీజేపీపై నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత, రైతు చట్టాల నిరసనలు, రెజర్ల ఆందోళనలు, జాట్?ల అసంతృప్తి వంటి అంశాలు రాజకీయ అస్త్రాలుగా మారినా- అవి కాంగ్రెస్?ను గెలుపు దిశగా నడిపించలేకపోయాయి. జాట్లు, ఎస్సీ ఓటర్లు 40శాతం ఉన్నా, కాంగ్రెస్‌కు కలిసిరాలేదు. రైతులకు కనీస మద్దతు ధర వంటి ఏడు గ్యారంటీలతో వరాలు జల్లు కురిపించినా ఆశించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఎలాగైనా అధికారం చేపట్టాలని భావించిన కాంగ్రెస్?కు ఓటమి తప్పలేదు. కానీ బీజేపీకి గట్టి పోటీ ఇచ్చింది.


# జమ్ము కశ్మీర్‌లో ఎన్‌సీ-కాంగ్రెస్ గెలుపు

ఎన్‌సీ 42 చోట్ల, కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయ దుందుభి
29 సీట్లకే పరిమితమైన బీజేపీ , ఇతరులకు, స్వంత్రులకు 10 స్థానాలు


శ్రీనగర్ (ప్రజా మంటలు): ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. మ్యాజిక్ ఫిగర్ కన్నా రెండు సీట్లు ఎక్కువగా గెలుచుకుంది. ఎన్‌సీ 42 చోట్ల, కాంగ్రెస్ 6 స్థానాల్లో విజయ దుందుభి మోగించాయి. బీజేపీ 29 సీట్లను సొంతం చేసుకుంది. పీడీపీ మూడు స్థానాలకు పరిమితమైంది. 10 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు. అందులో ఒకరు ఆప్ అభ్యర్థి ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్పు వంటి నిర్ణయాల నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో జమ్ముకశ్మీర్ ప్రజలు ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమివైపే మొగ్గు చూపారు. పూర్తి స్థాయి రాష్ట్ర హోదా సాధనకు కృషి చేస్తామన్న వాగ్దానాన్ని నమ్మి- ఆ రెండు పార్టీలకే పట్టం కట్టారు. పీడీపీ కూడా ఇలాంటి హామీలే ఇచ్చినా- గతంలో బీజేపీతో జట్టు కట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీని నమ్మలేదు. చరిత్రలో తొలిసారి జమ్ముకశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గెలుపొందింది ఆప్. దోడా నియోజకవర్గం నుంచి ఆప్ టికెట్‌పై పోటీ చేసిన మెహ్రాజ్ మాలిక్- బీజేపీ అభ్యర్థిపై గజయ్ సింగ్ రాణాపై 4,538 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తానికి జమ్ముకశ్మీర్‌లో హంగ్ ఏర్పడుతుందని మిగతా 2లో..

## జమ్ముకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా

- ప్రకటించిన పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా



శ్రీనగర్ (ప్రజా మంటలు): జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మిగతా 2లో..



జమ్ము కశ్మీర్

| పార్టీ | 2024 (90) | 2014 (87) |
|---|---|---|
| నేషనల్ కాన్ఫరెన్స్ | 42 | 15 |
| బీజేపి | 29 | 25 |
| కాంగ్రెస్ | 6 | 12 |
| పిడిపి | 3 | 28 |
| సిపిఐ(ఎం) | 1 | 1 |
| ఇతరులు | 9 | 3 |
| ఇండిపెండెంట్లు | | 3 |



హర్యానా (90)

| పార్టీ | 2024 | 2019 |
|---|---|---|
| బిజెపి | 48 | 40 |
| కాంగ్రెస్ | 37 | 31 |
| జెజెపి | 0 | 10 |
| ఐఎన్ఎల్డి | 2 | 1 |
| హెచ్ఎల్పి | 0 | 1 |
| ఇతరులు | 3 | 7 |

## పొలిట్రిక్స్

మీకొకటి మాకొకటి
లెక్క లెవలైంది,
ఎన్నికల ఫలితాలు
తెగ ఉత్కంఠ రేపింది!

నువ్వా-నేనా అన్నట్టు
పోటీపడ్డ 'టూ' పార్టీస్,
హర్యానాలో కమలం
కానీ కశ్మీర్లో కలాస్!

- న్యాలకంటి నారాయణ
9346200066

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పొంగులేటి



ఖమ్మం (ప్రజా మంటలు): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు. వరదల్లో కనీవిని ఎరుగని రీతిలో ఇక్కడి ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ చేస్తుంది. మృత్స్యకారులను మిగతా 2లో..


# మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

- కసరత్తులు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- మంత్రుల ఆద్వర్యంలో కీలక చర్చలు
- డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో..మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మంగళవారం నాడు సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆద్వర్యంలో రవాణా శాఖ, పీఆర్ ఆర్డీ ఉన్నాధికారుల సమావేశం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు. రవాణా శాఖ స్పెషల్ సెక్రటరి వికాస్ రాజ్, కమిషనర్ ఇలంబర్తి, పీఆర్ ఆర్ డీ సెక్రటరి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, టీజీ ఆర్టీసీ ఉన్నతాధికారులు మిగతా 2లో..

## ప్రజా నాడి




# ఖాతా తెరవని 'ఆప్'.. కాంగ్రెస్ ఓట్లకు గండి

- రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు
- ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు
- ఫలితాల వేళ కేజ్రీవాల్ వ్యాఖ్య



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా.. జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కుంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కుంటోంది.

**ఎన్నికలను లైట్‌గా తీసుకోవద్దు : కేజ్రీవాల్**

హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతికిల బడింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని వ్యాఖ్యానించారు.



మొదటి పేజీ తరువాయి

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

"ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడిపనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వంత రాష్ట్రం హరియాణాలో ఆప్ ఖాతా తెరవలేదు.హరియాణాలో భాజపా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం భాజపాకు లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. చివరకు ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

# జమ్ము కశ్మీర్‌లో ఎన్‌సీ–కాంగ్రెస్ గెలుపు

ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు వేయగా, అందుకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి.అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలున్నాయి. 2014లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 87 సీట్లలో భాజపా 25 స్థానాలు సాధించింది. పీడీపీతో పొత్తు పెట్టుకొని ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. నియోజకవర్గాల పునర్విభజనతో ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో సీట్లు 90కి పెరిగాయి. అయితే గవర్నర్ కోటాలో ఐదు నామినేటెడ్ సీట్లు ఉన్నాయి. దీంతో మ్యాజిక్ ఫిగర్ 48గా ఉంది. 2019లో ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలు(జమ్మూకశ్మీర్, లద్దాఖ్)గా కేంద్రం విభజించింది. ఈ నేపథ్యంలో జరిగినతొలి ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ రాణించింది. అక్కడి మరో ప్రాంతీయ పార్టీ పీడీపీ మూడు స్థానాలు దక్కించుకుంది. ఇండియా కూటమిలో భాగమైన ఆప్.. ఇక్కడ తొలిసారి పోటీ పడి, ఖాతా తెరిచింది. స్వతంత్రులు ఏడు స్థానాలు దక్కించుకున్నారు.ఈ విజయంతో సంతోషంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లా నే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతారని తెలిపారు. 'పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని (2019లో ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ) తాము అంగీకరించడం లేదని స్పష్టంగా చెప్పారు. ఒమర్ అబ్దుల్లానే తదుపరి ముఖ్యమంత్రిగా ఉంటారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది" అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు.

## జమ్ముకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా

**- ప్రకటించిన పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా**

బాధ్యతలు చేపట్టనున్నారు. ఆ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా మంగళవారం ఈమేరకు అధికారికంగా ప్రకటించారు. ఎన్‌సీ–కాంగ్రెస్ కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వానికి ఒమర్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేశారు.'పదేళ్ల తర్వాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. 2019 ఆగస్టు 15న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం (ఆర్టికల్ 370 రద్దు) తమకు ఆమోదయోగ్యం కాదని జమ్ముకశ్మీర్ ప్రజలకు తమ తీర్పుతో నిరూపించారు. ఈ ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేసిన అందరికి నా కృతజ్ఞతలు. మేము నిరుద్యోగాన్ని అంతం చేయాలి. ద్రవ్యోల్బణం, డ్రగ్స్ వంటి సమస్యలను పరిష్కరించాలి. ఇప్పుడు ఎల్‌జీ, ఆయన సలహాదారులు ఉండరు. కేవలం ప్రజల కోసం పనిచేసే 90 మంది ఎమ్మెల్యేలు ఉంటారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది' అని ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు.జమ్ముకశ్మీర్‌లో అధికారం చేపట్టడమే లక్ష్యంగా ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమిగా ఏర్పడి, ఎన్నికల్లో పోటీ చేశాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయంపై ఎలాంటి ప్రకటన చేయకుండానే ఎన్నికల ప్రచారం సాగించాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని తేలిన నేపథ్యంలో ఒమర్ ముఖ్యమంత్రి అవుతారని ఫరూక్ అబ్దుల్లా అధికారిక ప్రకటన చేశారు

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి పొంగులేటి**

కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాజకీయ, ఆర్థికంగా ఈ సామాజికవర్గం అభివృద్ధి కావాలని సీఎం రేవంత్ ?ఆలోచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నం. మీ ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటా.. అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా' అని పొంగులేటి అన్నారు.

## మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు

చర్చలు జరిపారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీం నగర్ లను ఎంపిక చేసారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్దం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

## జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాల కోసం కొత్త పాలసీ

**- ప్రారంభించిన కేంద్రమంత్రి గడ్కరీ**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):



జాతీయ రహదారుల వెంబడి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైవేలపై ప్రయాణించే వారికి స్వచ్ఛమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్స్ వంటి సౌకర్యాలు లభించనున్నాయి. దీనికోసం ఉద్దేశించిన హంసఫర్ పాలసీని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళవారం ప్రారంభించారు. ఈ పాలసీ ప్రకారం పెట్రోల్ పంపుల వద్ద టాయిలెట్లతో పాటు వీల్‌చైర్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్, డార్మిటరీ, ఫుడ్ కోర్టు, ఏటీఎం, వాహనాల రిపేరింగ్ షాప్, ఫార్మసీ వంటివి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయంటూ ఆ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ విధానం వల్ల జాతీయ రహదారులపై ప్రయాణికులకు మెరుగైన, ఆనందదాయకమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కొత్తగా ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని చెప్పారు. తద్వారా ఆయా సౌకర్యాలు అందించే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు రానున్న రోజుల్లో మెరుగైన సేవలకు హంసఫర్ అనేది పర్యాయపదంగా మారనుందని చెప్పారు. ప్రయాణికులతో పాటు డ్రైవర్లకూ జాతీయ రహదారుల వెంబడి సేవలు లభిస్తాయన్నారు.

# హరియాణా ఎన్నికల్లో వినేశ్ ఫోగట్ సంచలన విజయం

**- జులానా నుంచి 4వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపు**

**- ప్రజల ప్రేమ ఫలితాల్లో కనిపించింది**

**- ఇది ప్రజల పోరాటం ..అందులో వారు గెలిచారు**

**- నేను వారి ప్రతినిధిని మాత్రమే.**

**- విజయం అనంతరం వినేశ్ వ్యాఖ్యలు**



చండీగఢ్( (ప్రజా మంటలు):

కుస్తీ యోధురాలు, కాంగ్రెస్ నాయకురాలు వినేశ్ ఫొగాట్ హరియాణా ఎన్నికల్లో విజయం సాధించారు.జులానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. పారిస్ ఒలింపిక్స్ వేదికగా త్రుటిలో పతకాన్ని చేజార్చుకున్న ఆమె.. ఎన్నికల సమరంలో మాత్రం ఓటమిని దరి చేరనివ్వలేదు. ఈ స్థానంలో బరిలో నిలిచిన భాజపా అభ్యర్థి యోగేశ్ కుమార్, ఆప్ అభ్యర్థి కవితా రాణి ఆమె చేతిలో పరాజయం పాలయ్యారు. గెలుపు అనంతరం వినేశ్ మీడియాతో మాట్లాడారు. "ప్రజల ప్రేమ ఫలితాల్లో కనిపించింది. ఇది ప్రజల పోరాటం. అందులో వారు గెలిచారు. నేను వారి ప్రతినిధిని మాత్రమే. రాబోయే ఐదేళ్లపాటు ప్రజల అంచనాలు అందుకోవడానికి కృషి చేస్తా. ఈ దేశం నాకు ఇచ్చిన ప్రేమ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటా" అని తెలిపారు.వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. "విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది" అని ఆమె ఫొటోను షేర్ చేశారు. తన సమీప భాజపా ప్రత్యర్థిపై ఆరువేల ఓట్ల తేడాతో ఆమె గెలుపొందారు. అక్టోబర్ 5న హరియాణాలో ఎన్నికలు జరగ్గా.. ఈ రోజు ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ రాష్ట్రంలో భాజపా మూడోసారి అధికారాన్ని చేపట్టే దిశగా పయనిస్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా.. తర్వాత కమలం దాటికి నిలవలేక రెండో స్థానానికి పరిమితమైంది.ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైన సంగతి తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఖాళీ చేతులతో ఆమె స్వదేశానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆ పరిణామం యావత్ భారతావనిని బాధించింది. అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించిన ఆమె కాంగ్రెస్‌లో చేరి రాజకీయ ప్రయాణాన్ని ఆరంభించింది.

## హరియాణా సీఎంగా 'నాయబ్' !

**- అతడి వైపే భాజపా మొగ్గు..!**

చండీగఢ్ (ప్రజా మంటలు):

హరియాణా లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఎన్నికల ఫలితాల్లో భాజపా దూసుకెళ్లింది మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసిన కాషాయ పార్టీ.. ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై కసరత్తు మెదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ సారి కూడా నాయబ్ సింగ్ సైనీనే హరియాణా సీఎంగా కొనసాగనున్నట్లు సమాచారం. ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలుండగా.. ఇప్పటివరకు జరిగిన లెక్కింపుల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసింది. 49 చోట్ల కాషాయ పార్టీ విజయం సాధించగా.. 36 స్థానాలను మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది. సీఎం నాయబ్ సింగ్ నేతృత్వంలో హరియాణాలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు భాజపా సిద్ధమైంది. రాష్ట్రంలో విజయం సాధించినందుకు ప్రధాని మోదీ.. నాయబ్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా.. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబరులో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అనంతరం సీఎంగా పగ్గాలు స్వీకరించారు.

## రవాణా శాఖలో సంస్కరణలు

**- ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్**

**- రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం**

**- సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం**

**- స్క్రాప్ పాలసీ అధ్యయనంతో ఇక్కడా అమలు**

**- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్, (ప్రజా మంటలు):

రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## విద్యుత్ శాఖలో ఉద్యోగాలకు త్వరలో భారీ నోటిఫికేషన్

**- 'పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశాం**

**విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్**

**- వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు**

**- ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తాం**

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష**

హైదరాబాద్,
(ప్రజా మంటలు):




విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

## అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం

**- పురస్కారాలను ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):



70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలు అందజేశారు. 2022కి గానూ కేంద్రం ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యా మేనన్ (తిరుచిత్రంబలం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డు అందుకున్నారు. 'కార్తికేయ 2' దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ఆట్టమ్' (మలయాళం), తెలుగు నుంచి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు, మిథున్ చక్రవర్తి 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారం స్వీకరించారు. "దాదాపు 15 ఏళ్ల కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇది. చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతానికి దీన్ని బాధ్యతగా చూడకుండా సెలబ్రేట్ చేసుకోవాల్సిన తరుణమిది. నా సహ నటులు, 'తిరుచిత్రంబలం' బృందానికి ఈ అవార్డు అంకితమిస్తున్నా. మంచి దర్శకులు, రచయితలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నా" అని నిత్యా మేనన్ పేర్కొన్నారు. 'పొన్నియిన్ సెల్వన్– 1'కు గానూ ఉత్తమ సంగీతం (నేపథ్యం) విభాగంలో అవార్డు అందుకున్నారు ఎ.ఆర్.రెహమాన్. ఆయన మాట్లాడుతూ.. "ప్రాంతం, భాష.. ఇలా సినిమాకి ఎలాంటి పరిధుల్లేవు. ఇది నేను అందుకున్న ఏడో జాతీయ అవార్డు. దీనికి కారకులైన ఫిల్మ్‌మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు మణిరత్నానికి కృతజ్ఞతలు" అని అన్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### మోహినీ అవతరాంలో దర్శనమిచ్చిన శ్రీవారు

### మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు

తిరుమల,అక్టోబర్ 8 (ప్రజా మంటలు):

తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ÷రిళిహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది. మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శీవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.



తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.



# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

### ఇప్పటికే వరుస ఎన్‌కౌవంటర్లలో 171 మంది హతం

### ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

హైదరాబాద్,(ప్రజా మంటలు):

దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ–నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్–దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.




# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

### మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు

### నేడు సరస్వతీదేవిగా అమ్మవారి దర్శనం

### పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు దంపతులు

విజయవాడ,అక్టోబర్ 8 (ప్రజా మంటలు):



ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గాదేవి మంగళవారం మహాలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జామునుంచే బారులు దీరారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆరో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తును నిర్వహించారు. నవరాత్రులలో ఏడవ రోజు బుధవారం మూల నక్షత్రం కావడంతో అమ్మవారు సరస్వతి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారికి బుధవారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రభుత్వం తరపున ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారు.. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ క్రమంలో ఏడో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష సప్తమి రోజు దుర్గమ్మవారు.. సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చదువు, విజ్ఞానం, సంగీతం, కళలకు దేవతగా సరస్వతి దేవిని భక్తితో కొలుస్తారు. ఓం శ్రీసరస్వతీ దేవియే నమ: అనే మంత్రం ఈ రోజు చదువుకోవాలి. ఈ రోజు.. అమ్మవారికి అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదంతోపాటు దద్యోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. ఇక సరస్వతి దేవిని తెలుపు రంగు చీరతో అలంకరిస్తారు. అయితే అమ్మవారి జన్మ నక్షత్రం.. మూలా రోజున అమ్మవారిని దర్శించుకుంటే.. శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇక ఈ రోజు అమ్మవారిని పూజించడం వల్ల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని విశ్వసిస్తారు. శరన్నవరాత్రుల్లో మూల నక్షత్రం రోజు సరస్వతి దేవిని ఆరాధిస్తారు. సప్తమి తిథి సరస్వతి అమ్మవారిది. ఇక అష్టమి దుర్గాదేవి. నవమి, మహార్నవమి మహిషాసుర మర్ధిని పూజిస్తారు. మూల నక్షత్రం ఉన్నప్పుడే సరస్వతి దేవిగా దుర్గమ్మను అలంకరించి.. పూజిస్తారు. మరోవైపు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దుర్గమ్మ వారు.. బుధవారం సరస్వతి దేవిగా దర్శనమివ్వనున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి జన్మ నక్షత్రం రోజు.. లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి పోటెత్తనున్నారు. ఇప్పటికే గత ఆరు రోజులుగా వివిధ రూపాల్లో దర్శమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు.

# పిఠాపురం బాలికపై అత్యాచార ఘటన

### తీవ్రంగా స్పందించిన డిప్యూటి సిఎం

### బాలికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

కాకినాడ,అక్టోబర్ 8 (ప్రజా మంటలు):

పిఠాపురంలో బాలికపై అత్యాచారం ఘటనను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. పట్టణానికి చెందిన బాలికకు మద్యం తాగించి మరీ అత్యాచారం చేశారని తెలిసి తీవ్ర మనోవేదనకు గురైనట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. మాధవపురం చెత్త డంపింగ్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పవన్ చెప్పారు. ఈ అఘాయిత్యం చాలా బాధ కలిగించిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచార సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు. వారి ద్వారానే ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. లేకుంటే నిందితుడు తప్పించుకునేందుకు ఆస్కారం ఉండేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, అతణ్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్థానిక జనసేన నాయకులు సైతం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్టువర్టుపురం ప్రాంతంలో ఓ బాలిక సోమవారం మధ్యాహ్నం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. అయితే అదే సమయంలో అటుగా వచ్చిన ఓ మహిళ, మరో వ్యక్తి ఆమె వద్దకు వచ్చి ఆటో ఆపారు. కాగితం చూపిస్తూ అడ్రస్ చెప్పాలంటూ కోరారు. అనంతరం బాలిక ముఖంపై మత్తు మందు స్ప్రే చేశారు. ఆమె స్పృహ తప్పి పడిపోగానే వెంటనే ఆటోలో ఎక్కించుకుని పట్టణ శివారు మాధవపురం డంపింగ్ యార్డుకు తీసుకెళ్లారు.

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

### రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు

### అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

హైదరాబాద్ (ప్రజా మంటలు):



రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్టాల్లో్ అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్దిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్దిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్దిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్దిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

# గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చారిత్రాత్మకం

## రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు దేశ చరిత్రలోనే ప్రథమం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

'జాతస్య మరణం ధృవం'... పుట్టిన వారికి మరణం తప్పదు. కానీ అకాల మరణం సంభవించినప్పుడు, అదీ కానరాని సుదూర దేశంలో అయినప్పుడు, ఆ కుటుంబం పడే బాధలు వర్ణనాతీతం. సంపాదించే వ్యక్తి మృతి చెందినప్పుడు ఆ కుటుంబం వీధిన పడడం సహజం. దూర తీరాలలో గల్ఫ్ దేశాలలో తెలంగాణ కార్మికులు మరణించిన సందర్భాలలో ఆ కుటుంబాలను ఆదుకునే నైతిక బాధ్యతతో 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేసేందుకు ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం.

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం16.09.2024 నాడు నాలుగు అంశాలతో జీవో నెంబర్ 205 ను విడుదల చేసింది.

గల్ఫ్ దేశాలలో మృతి చెందిన తెలంగాణ ప్రవాసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపు అంశం ఇందులో ఒకటి. జీవో నెంబర్ 205 కు కొనసాగింపుగా... రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు కొరకు మార్గదర్శకాలతో కూడిన జీవో నెంబర్ 216 ను 07.10.2024 నాడు ప్రభుత్వం విడుదల చేసింది.

గల్ఫ్ కార్మికుల సంక్షేమం విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు దేశ చరిత్రలోనే ప్రథమం.

**నిబంధనలు - అర్హత ప్రమాణాలు:**

ఆరు అరబ్ గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్, ఓమాన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో సహా ఇరాక్ లో మరణించినవారికి వర్తింపు.

2023 డిసెంబర్ 7 న లేదా తర్వాత చనిపోయిన కార్మికులకు మరణానికి కారణం ఏదైనా (సహజ మరణం, ప్రమాద మరణం, బలవన్మరణం ఏదైనా వర్తిస్తుందని అన్వయింపు).

మరణించిన గల్ఫ్ ఉద్యోగి జీవిత భాగస్వామి, పిల్లలు లేదా తల్లిదండ్రులు ప్రాధాన్యత క్రమంలో (తెలంగాణకు చెందినవారు) ఈ ప్రయోజనం కోసం కుటుంబ సభ్యులుగా పరిగణించ బడతారు.

మరణించిన గల్ఫ్ ఉద్యోగి మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్).

మరణించిన గల్ఫ్ కార్మికుని రద్దు చేయబడిన పాస్ పోర్ట్ (క్యాన్సల్డ్ పాస్ పోర్ట్).

మరణించిన సమయంలో గల్ఫ్, ఇరాక్ దేశాలలో ఉద్యోగానికి సంబంధించిన రుజువు (ఉదా. వర్క్ వీసా, ఉద్యోగ ఒప్పందం).

మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబ సభ్యుడు సంబంధిత జిల్లా కలెక్టర్‌కు అవసరమైన పత్రాలతో పాటు దరఖాస్తును సమర్పించాలి.

అర్హులైన దరఖాస్తుదారుల చెల్లుబాటు అయ్యే బ్యాంకు ఖాతా వివరాలు. ధృవీకరించిన తర్వాత, జిల్లా కలెక్టర్ అర్హతగల కుటుంబ సభ్యునికి చెల్లింపు కోసం ప్రొసీడింగ్స్ రూపంలో ఎక్స్ గ్రేషియా యొక్క అధికారిక మంజూరును జారీ చేస్తారు.

మంజూరైన రూ.5 లక్షలు అర్హత కలిగిన కుటుంబ సభ్యుల (లు) బ్యాంకు ఖాతాకు నేరుగా బదిలీ చేయబడుతుంది.

మృతి చెందిన తేదీ లేదా మృతదేహాన్ని స్వీకరించిన తేదీ నుంచి ఆరు నెలల లోపు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించాలి.

జిల్లా కలెక్టర్లకు మంజూరి అధికారం ఉంటుంది. అనవసరమైన జాప్యాన్ని నివారించి వీలైనంత త్వరగా ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేస్తారు.

తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై విభాగం అకౌంట్ ద్వారా చెల్లింపులు చేస్తారు.

'గల్ఫ్' తో సహా 18 ఈసీఆర్ దేశాలకు వర్తింపజేయాలి.

విదేశాలకు వెళ్లే మన కార్మికుల భద్రత అంశం, అనుకూలంగా లేని కార్మిక చట్టాలను దృష్టిలో పెట్టుకొని 41 సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం ఎమిగ్రేషన్ యాక్టు-1983 ను రూపొందించింది. 18 దేశాలను ఈసీఆర్ దేశాలుగా వర్గీకరించారు. ఈసీఆర్ అంటే... ఎమిగ్రేషన్ క్లియరెన్స్ రిక్వయిర్డ్ (విదేశాలకు వెళ్ళడానికి ప్రభుత్వ అనుమతి అవసరమైన) అని అర్థం.

తెలంగాణ ప్రభుత్వం తన సంక్షేమ చర్యల్లో భాగంగా విడుదల చేసిన జీవో ను ఆరు అరబ్ గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్, ఓమాన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో సహా ఇరాక్ లో మరణించిన వారికి వర్తింపజేశారు. ప్రవాసీ కార్మికులపై సీఎం రేవంత్ మరింత దయతో ఉదారంగా వ్యవహరించాలని విజ్ఞప్తులు వస్తున్నాయి.

**ఇవీ 18 ఈసీఆర్ దేశాలు:**

1. బహ్రెయిన్, 2. కువైట్, 3. ఓమాన్, 4. ఖతార్, 5. సౌదీ అరేబియా, 6. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, 7. ఇరాక్, 8. అఫ్ఘనిస్తాన్, 9. జోర్డాన్, 10. లెబనాన్, 11. లిబియా, 12. మలేసియా, 13. సుడాన్, 14. సౌత్ సుడాన్, 15. సిరియా, 16. యెమెన్, 17. ఇండోనేసియా, 18. థాయిలాండ్. వీటితో పాటు సింగపూర్, ఇజ్రాయిల్, కాంబోడియా, రష్యా, ఉక్రేన్, మాల్దీవ్స్ తదితర దేశాలలో ఉన్న వారికి కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తులు వస్తున్నాయి.

మరణించిన సమయంలో గల్ఫ్, ఇరాక్ దేశాలలో ఉద్యోగానికి సంబంధించిన రుజువు (ఉదా. వర్క్ వీసా, ఉద్యోగ ఒప్పందం) ఉన్నట్లు ఆధారాలు సమర్పించాలి అనే నిబంధనతో చాలా మంది ఆందోళనతో ఉన్నారు. యజమానుల హింసలు భరించలేక పారిపోయిన వారు, కొందరు ఏజెంట్లు పర్మనెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని విజిట్ వీసాపై విదేశాలకు తీసికెళ్ళి వదిలేసిన సందర్భంలో 'ఖల్లివెల్లి' (అక్రమ నివాసులు) గా మారిన వారికి ఈ పథకం వర్తించకపోతే చాలా మందికి అన్యాయం జరుగుతుందని చర్చ నడుస్తోంది.

ప్రవాసీ కార్మికులపై సీఎం రేవంత్ మరింత దయతో ఉదారంగా వ్యవహరించాలని నిబంధనలు సడలించి ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేలా చేయాలని విజ్ఞప్తులు వస్తున్నాయి. త్వరలో నియమించే సలహా కమిటీ ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని ప్రవాసుల కుటుంబాలు ఆశాభావంతో ఉన్నాయి.

# తెలంగాణలో బలపడడమే లక్ష్యం

## రేవంత్‌పై విమర్శలకు బిజెపి పదును

హైదరాబాద్,అక్టోబర్ 8 (ప్రజామంటలు): తెలంగాణలో బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది. అదేపనిగా అధికార కాంగ్రెస్‌ను విమర్శలుచేసే ప్రయత్నాలకు పదను పెడుతోంది. ప్రధాని మోడీ సహా నేతలంతా కాంగ్రెస్‌పై పడ్డారు. కేంద్రంలో తామిచ్చిన హామీలను అమలు చేయలేని వారు తెలంగాణలో మాత్రం అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. తమకో నీతి...తెలంగాణకో నీతి అన్న చందంగా బిజెపి నేతల తీరు ఉంది. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను వెంటనే ఆగం చేయాలన్న ఆతురత కనిపిస్తోంది. పది నెలలకే తెలంగాణ ఆగమయ్యిందన్న భావనలో బిజెపి ఉంది. పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసి అలసిపోయారు. ఒక్కటంటే ఒక్క అవినీతిచర్యలపై చర్య తీసుకోలేదు. బిజెపి సెల్ఫ్‌గోల్ కారణంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు పరిస్థితులు సహకరించాయి. అయినా వారు రాజకీయ పరిస్థితులను గుర్తించడం లేదు. కోటి ఉద్యోగాల హామీని బిజెపి ఎప్పుడో మరిచి పోయింది. విభజన హామీలను తుంగలో తొక్కింది. ఇవన్నీ ఎవరు ప్రశ్నించాలి. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఏ విధంగా సాయం వచ్చే ఆలోచించరు. ఎలా నిధులు తీసుకుని రావచ్చో పట్టించుకోరు. విలీన మండలాలపై మాట్లాడరు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడివడ్డ ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి అధికారంలోకి వచ్చింది. అక్కడ కేవలం టిడిపి, జనసేన కారణంగా బిజెపి కొంత నిలదొక్కుకో గలిగింది. జగన్ పాలన కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. అరచాక పాలనతో విసిగి పోయిన ప్రజలు ఈ కూటమికి పట్టం కట్టారు. ఇందులో బిజెపి చేసిన ప్రయత్నం ఏమీ లేదు. ఇదంతా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి కృషిగానే గుర్తించాలి. అయితే ఇదంతా తమ ఘనతగా బిజెపి నేతలు భావిస్తున్నారు. అందుకే తెలంగాణలోనూ ఎలాగైన గంటకొట్టాలన్న ఆత్రుతలో ఉన్నారు. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. గతంలో కూడా ఆయనను పొమ్మనలేక పొగపెట్టడంతో బఎన్‌డిఎ కూటమి నుంచి బయటకు వచ్చారు. దీంతో జగన్‌కు పరోక్షంగా బిజెపి మద్దతు ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ అవినీతిపై బాకాలూదిన బిజెపి నేతలు ఒక్క కేసులోనూ తేల్చలేకపోతున్నారు. ఇకపోతే లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే బిజెపి దేశవ్యాప్తంగా దానిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసింది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారాహి డిక్లరేషన్ ప్రకారం దేశవ్యాప్తంగా సనాతన ధర్మ పరిషత్ ఏర్పడితే .. తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఇది చేయడానికి కేంద్రం ముందుకు వస్తుందా అన్నది ముఖ్యం. దీనికి చంద్రబాబు అంగీకరిస్తారా అన్నది మరీ ముఖ్యం. అందుకే ఇప్పుడు ఎపిని వదిలి తెలంగాణపై పడ్డారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని గోలపెడుతున్నారు. వ్యవసాయ చట్టాలతో వందాలాదిమందిని పొట్టన పెట్టుకుని, వెనక్కి తగ్గని మోడీ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడంలోనే రాజకీయం ఉంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఢిల్లీ, బీహార్, బెంగాల్, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కనుక మంచి ఫలితాలు సాధిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఢోకా ఉండదు. అప్పుడు వారు అనుకున్నట్లుగా జమిలి ఎన్నికల జమానా కూడా రాగలదు. అయితే ఈ రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలితాలు సాధించగలదా అనేది అనుమానమే. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల్లో బిజెపికి మిశ్రమ ఫలితాలు వచ్చాయి. అయినా తన ప్రయత్నాలు మరింత పక్కాగా అమలు చేసే క్రమంలో దక్షిణాదిలో విజయం సాధించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని చీకాకు పెట్టాలని చూస్తోంది. రుణమాఫీ జరగలేదని, ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని వాదిస్తోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ స్వయంకృతా పరాధం కారణంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగిందనడంలో సందేహం లేదు. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను మాటుమాయం చేసే ఆత్రుతలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడ్డాయి. ఇదే అవకాశంగా ఇప్పుడు బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది. దక్షిణాదిలో బలం పెంచుకోవాలని అనుకుంటున్న బిజెపి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవద్దన్న సంకల్పంలో ఉంది. అందుకు తెలంగాణలో తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# కాశ్మీర్ ఫలితాలు బిజెపికి దెబ్బ !

కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించా ల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్ధీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా,

ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు..వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు. దేశమంతా హర్షించింది. అయోధ్య రాముడి సమస్యకు ఇన్నాళ్లకు ఓ పరిస్కారం దక్కిందని దేశ ప్రజలు సంతోష పడ్డారు. అయితే రామ మందిరం నిర్మాణం పూర్తి చేశామన్న ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు దిగిన బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. అయోధ్య అసెంబ్లీ ఉన్న ఫైజాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని ఇండీ కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. అంటే ఇన్నేళ్ల కలను తీర్చిన అయోధ్య ప్రజలు చుట్టు పక్కల నియోజకవర్గాల వాళ్లు బీజేపీని తిరస్కరించారు. ఇది బీజేపీకి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. అంటే అయోధ్య ఆలయం వద్ద చుట్టుపక్కల ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. అయోధ్ అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన వారు ఆనందంగా లేరు. వారికి తగిన పరిహారం దక్కలేదు. తాజాగా రెండో షాక్ తగిలింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో విలీనం చేసినా ఫలితలం లేకుండా పోయింది. కారణం అప్పటికే అక్కడి హిందువులను తన్ని తరిమేశారు. దీంతో అక్కడ పూర్వం నుంచి ఉంటూ వచ్చిన హిందువులు, పండిట్లను కాశ్మీర్‌కు తిరిగి తీసుకుని రాలేక పోయారు. ఆర్టికల్ 370 రద్దు కోసం బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా వ్యూహం పన్నింది. ఫలితంగా కశ్మీర్ రాష్ట్రం హోదా కోల్పోయి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్త ప్రయాణం మొదలు పెట్టాయి. 370 రద్దు తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. పాకిస్థాన్ కబంధ హస్తాల్లోనూ..వేర్పాటు వాద శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్న కశ్మీర్‌ను పూర్తిగా దేశం చేతుల్లోకి తెచ్చుకునేలా.. చేసిన చర్యకు దేశభక్తితో ప్రజలంతా ఉప్పొంగిపోయారు. కానీ స్థానికంగా ఉన్నవారు మాత్రం పాక్ మనస్థత్వం నుంచి బయటపడలేదు. అందుకే అక్కడి ప్రజలు బీజేపీకి పట్టం కట్టలేదు. ఛాందసవాద పార్టీలకే ప్రజలు ఓటేశారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీని గద్దె దింపాలని కాంగ్రెస్ దేశంలోనే చాలా విపక్షాలు ఏకం చేసి ఇండీ కూటమిగా ఏర్పడ్డాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనంత పోటీ ఇచ్చింది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి. సొంతంగా 99 ఎంపీ స్థానాలు గెలుచుకుని బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించటమే కాదు..పార్లమెంటులో బీజేపీ ఆటలు సాగే అవకాశం లేనంత పెద్దశక్తిగా నిలబడింది. మొత్తంగా ప్రజలు నిత్యం ఎదురయ్యే సమస్యలకే ప్రాధాన్యం ఇస్తారని పాలకులు గుర్తించాలి. 370 ఆర్టికల్ రద్దు చేసినా ఇంకా అక్కడి ప్రజలు ఛాందసవాద పార్టీల గుప్పటి నుంచి బయటపడలేదు. దీనిని గుర్తించి బిజెపి తగు నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. విజయగర్వంతో కాకుండా వివేచనతో అడుగులు వేయకపోతే ఈ విజయాలు కూడా దక్కవని బిజెపి నాయకత్వం గుర్తిస్తే మంచిది.

# ఆత్మీయుడికి అశ్రునివాళి

పేరుకు గోపి అయినా గోడ మీది పిల్లివి కావు
ఆత్మాభిమానమే కట్టని నీ కోట గోడ.
సందుగొందుల్లో ఆటపాటలతో
అల్లరి చిల్లరగా మొదలైన మన సోపతి
బతుకంతా పెనవేసుకున్న పూలపందిరి.

నీ సాంగత్యం మాకు ఆనందాల పడవ
నీ మాట చిక్కుముడులకు ఆటవిడుపు,
మేము కలవకుంటే నీకు గడిచేదేమో కానీ
మాకైతే ఆ రోజు చీకటి వీడని అమావాస్యే.

మా భువన విజయంలో నీవు
క్లిష్ట సమస్యలను విడదీసే రామలింగవు.
ఎంత స్నేహసముద్రుడివైనా
విలువలు వీడని నీ అభిమానం..
నీ గళమున మెరిసే ఆభరణం.

మనసారా హాయిగా నవ్వుతూనే
పెదవి చివర నిర్వేదాన్ని మడతేస్తావు.
గొప్పగా పుట్టినావు గొప్పగానే బతికావు
వారసత్వపు ఆస్తి ఉన్నా లేకున్నా
వంశ ప్రతిష్టను నిలిపి వుంచినావు

జగిత్యాలయే నీ జలాశయం
ఒడ్డు దాటేందుకు ఒప్పని బంధం నీది.
నీకు నీవే ఒక ప్రపంచం
నీ చిక్కులకు నీవే పరిష్కర్తవు.

ఆరితేరిన క్రీడాకారుడివి నీవు
ఒడుపుగా గెలుపును దరిచేర్చవలవు.
లౌక్యం, సమయస్ఫూర్తిల కర్ణుడివి నీవు
జేబులో బరువు లేకున్నా బాధల్ని దాటగలవు

మా నుంచి ఏమి నేర్చుకున్నావో లేదో
మాకు జీవితాన్ని గెలిచే తోవ చూపావు
కష్టాల సుడిగుండంలో పడ్డాక
ఎవడికైనా 'కేరాఫ్ అడ్రస్ అంగడి గద్దెలు'
అన్న చమత్కార చెణుకు విసిరావు

మా పక్కనే నడుస్తూ నవ్వుతూ తుళ్ళుతూ
తోడుంటావు అనుకున్నాం కానీ
ఏడాదిన్నర పాటు చూపులే భాషగా
మంచానికే అతుక్కుపోతావని
ఏ కోశానా అనుకోలేదు

నీవు లేకున్నా నీ రూపం, మాటలు
చేష్టలు, చౌక బేరాలు, ధైర్య వచనాలు
మా నిత్యజీవితంలో తోడుంటాయి
అందుకే అమరజీవివిరా నీవు..

ఎక్కడో ఓ చోట ఎన్నడో ఓ నాడు
మనం మళ్ళీ కలుస్తామని
మన ముచ్చట్లు, నవ్వులు
మళ్ళీ విరబూస్తాయనే పిచ్చి ఊహ మాది
ఇప్పటికైతే ఇంతే.. ఇక సెలవు మిత్రమా..

బి నర్సన్
ధరన్ గుండేటి (జగిత్యాల)
(6 వ తేదీన మరణించిన అలిశెట్టి రాజగోపాల్ స్మృతిలో...)

## సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు సరికాదు

**- ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ**

**- నేడు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలకు మందకృష్ణ పిలుపు**

హైదరాబాద్ (ప్రజామంటలు): రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టరేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు.రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా.. రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా.. వంశికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ మారి వచ్చిన వివేక్ కుటుంబంలో రెండు సీట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి వాళ్లతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. కడియం శ్రీహరిని తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డే చెప్పారని.. సిట్టింగ్ ఎంపీ అయిన పసునూరు దయాకర్‌కు టికెట్ రాకుండా అడ్డుకున్నారని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని విరుచుకుపడ్డారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి నియామకాలు జరపవద్దని కోరామన్నారు. వర్గీకరణ లేకుండానే రేపు 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోల్పోకుండా ఉండేందుకు రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మాల సామాజికవర్గానికి చెందిన మల్లికార్జున్ ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురై పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని ... అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడుతానని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్‌ను చూసి గర్వపడుతున్నానని.. దామోదర్ రాజనర్సింహను చూసి సిగ్గుపడుతున్నా అని అన్నారు. బీసీ సమావేశాలకు హాజరై కులగణన జరిగే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని పొన్నం ప్రభాకర్ గట్టిగా చెబుతున్నారన్నారు. బీసీల ప్రయోజనాల కోసం పొన్నం ప్రభాకర్ ధైర్యంగా మాట్లాడు తున్నారని చెప్పారు. మాదిగ కోటాలో మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ మాదిగల ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదని మండిపడ్డారు. జాతి ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని.. లేకపోతే బయటకు రా దామోదర రాజనర్సింహ అంటూ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

# కోల్‌కతా ఆర్‌జికర్ ఆస్పత్రి ఘటన

## 50మంది వైద్యుల మూకుమ్మడి రాజీనామా


**- ప్రభుత్వ తీరుకు నిరసనగా నిర్ణయం**

కోల్‌కతా (ప్రజామంటలు):
కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు వైద్యులు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈ క్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఆందోళనల్లో భాగంగా వారు ఈ సాయంత్రం ప్రదర్శన నిర్వహించనున్నారు.

## భౌతిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్..

## జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు పురస్కారం

స్టాక్‌హోం (ప్రజామంటలు):




భౌతికశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది (2023) భౌతికశాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్ అగోస్తి, హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్–స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యులియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకు 117సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నేడు భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడించారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి , అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

## దద్ధరిల్లిన బీరుట్


**- ఇజ్రాయెల్ దాడుల్లో మరో కీలక నేత సోహిల్ హ్సైన్ హ్సైనీ మృతి**

బీరుట్ (ప్రజామంటలు):



ఇజ్రాయెల్ సోమవారం హెజ్‌బొల్లా పై భారీస్థాయిలో జరిపిన దాడుల్లో హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయ కమాండర్ సోహిల్ హ్సైన్ హ్సైనీ ప్రాణాలు కోల్పోయినట్లుగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ మంగళవారం ప్రకటించాయి. ”హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయం అధిపతి సోహిల్ హ్సైన్ హ్సైనీని ఐడీఎఫ్ హతమార్చింది. సోమవారం ఇంటెలిజెన్స్ విభాగం అందించిన కచ్చితమైన సమాచారంతో వైమానిక దళం దాడులు చేసింది. ఈ దాడుల్లో హ్సైనీ మృతి చెందారు” అని ఇజ్రాయెల్ దళాలు పేర్కొన్నాయి. కాగా ఈవిషయంపై ఇప్పటివరకు హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన లేదు.హమాస్‌లో కీలక నేతలే లక్ష్యంగా కొంతకాలంగా ఇజ్రాయెల్ హమాస్‌పై భారీస్థాయిలో విరుచుకుపడుతోంది. అక్టోబర్ 7(సోమవారం)తో గాజా యుద్ధానికి ఏడాది పూర్తవడంతో హమాస్, బీరుట్‌పై ఏకకాలంలో బాంబుల వర్షం కురిపించింది. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక కేంద్రాలే లక్ష్యంగా విరామం లేకుండా వైమానిక దాడులకు పాల్పడింది. గాజాలో హమాస్‌పైనా ఆదివారం ఐడీఎఫ్ విరుచుకుపడింది. దేర్ అల్–బలాహ్‌లోని ఓ మసీదు, ఓ పాఠశాలపై దాడి చేసింది. ఈ రెండు ఘటనల్లో 26 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. అయితే తాము హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని ఐడీఎఫ్ పేర్కొంది.

# సిన్వార్ సేఫ్..



**- సజీవంగానే ఉన్న హమాస్ అధినేత**

**- ఇజ్రాయెల్‌కు మీడియా కథనాలు**

బీరుట్ (ప్రజామంటలు):
అక్టోబరు 7నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యహ్యా సిన్వార్ ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయన సజీవంగా ఉన్నారని, ఖతర్‌తో రహస్య సంబంధాలను ఏర్పర్చుకుంటున్నారని తెలుస్తోంది. ఈమేరకు ఇజ్రాయెల్‌కు చెందిన పలు మీడియా కథనాలు ఉటంకిస్తున్నాయి.హమాస్ అధినేత యహ్యా సిన్వార్ సజీవంగా ఉన్నారని ఓ సీనియర్ ఖతర్ దౌత్యవేత్త తన సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఆయన చుట్టూ ఇజ్రాయెల్ బందీలను తనకు రక్షణ కవచంగా ఉంచుకున్నట్లు ఖతర్ అధికారులు గతంలో పేర్కొన్నట్లు అందులో ఉంది.గత నెల 21న ఇజ్రాయెల్ హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా భీకర దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి. వీటిల్లో సిన్వార్ మృతిచెంది ఉంటారని అవి భావించాయి. ఈక్రమంలో ఆయన నుంచి ఎలాంటి ప్రకటనలు వెలువడకపోవడంతో అవి మరింత బలపడ్డాయి. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 22 మంది మృతి చెందినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై దాడులకు సూత్రధారి అయిన సిన్వార్.. ఈ ఏడాది ఆగస్టులో హమాస్ అధినేతగా నియమితులయ్యారు.

## హమాస్ చెరలోని ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయాలి

**- అమెరికా కీలక వ్యాఖ్యలు**

**- మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం**

**- ఇజ్రాయెల్ మాజీ ప్రధాని**

టెల్‌అవీవ్ (ప్రజామంటలు): అక్టోబరు 7నాటి హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో వేల మంది మృతిచెందగా అనేకమందిని హమాస్ బందీలుగా తీసుకెళ్లింది. ఈ క్రమంలో అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారందరినీ విడుదల చేయాలని పిలుపునిచ్చింది. అదేవిధంగా బందీలను వారి కుటుంబాలకు దగ్గర చేసేంతవరకు విశ్రమించమని ప్రతిజ్ఞ చేసింది. ఈ మేరకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ విలేకరులతో మాట్లాడారు.'హమాస్ చెరలోని బందీలను వెంటనే విడుదల చేయాలి. వారిని వారి కుటుంబాల వద్దకు చేర్చేంతవరకు యూఎస్ విశ్రమించదు. అక్టోబరు 7నాటి దాడుల్లో మృతి చెందిన 1200 మందిలో 46 మంది అమెరికన్లు ఉన్నారు. అదేవిధంగా హమాస్ బందీలుగా తీసుకెళ్లిన 250 మందిలో 12 మంది అమెరికన్లు, గాజాలో 101 మంది బందీలలో ఏడుగురు అమెరికన్లు ఉన్నట్లు సమాచారం' అని మాథ్యూ వెల్లడించారు. ఈ సందర్భంగా మృతులకు ఆయన సంతాపం తెలిపారు. బందీలను తీసుకొచ్చేందుకు కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం మృతులకు సంతాపం తెలిపారు. దీనికి ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది.గత ఏడాది అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 1,200 మందికి పైగా మృత్యువాత పడ్డారు. 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. దీంతో హమాస్ నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయెల్ భారీ ఎదురుదాడిని ప్రారంభించింది.



**మోదీజీ.. యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నాం: ఇజ్రాయెల్ మాజీ ప్రధాని**

ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై ఏడాది పూర్తయ్యింది. ఈక్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముంగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోదీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్– హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధ ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం ' అని ఆయన పేర్కొన్నారు.యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందినవారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే.. అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు.గత ఏడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200 మంది మృత్యువాత పడగా.. 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా.. రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# మాపై దాడులు చేస్తే ప్రతీకారం తప్పదు

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక

జెరూసలెం (ప్రజామంటలు):
ఇరాన్– ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈనేపథ్యంలో ఇరాన్ ఇజ్రాయెల్‌కు హెచ్చరికలు చేసింది. ఇకపై ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఎలాంటి దాడులు జరగకూడదని, అలా జరిగితే ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు పాల్పడతామని పేర్కొంది. ఇరాన్ మౌలిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరిగినా ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులు తప్పవని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరక్చీ హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా మృతి అనంతరం ఇరాన్ 200 బాలిస్టిక్ మిస్సైళ్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. దీంతో ఇరాన్ పెద్దతప్పు చేసిందని, మూల్యం చెల్లించుకుంటుందని, ప్రతీకార దాడి తప్పదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్న విషయం తెలిసిందే.ఇరాన్ అణుస్థావరాలపైనే ఇజ్రాయెల్ దాడి చేయొచ్చని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుమానం వ్యక్తంచేశారు. అయితే అణుస్థావరాలతో పాటు.. చమురు క్షేత్రాలనూ లక్ష్యంగా చేసుకొనే అవకాశం ఉందని ఐడీఎఫ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈవిషయంపై ఇరాన్ సుప్రీంలీడర్, సలహాదారు కమాల్ ఖర్రాజీ మాట్లాడుతూ ఇరాన్ ఉనికి ప్రమాదంలో పడితే మాత్రం తమ దేశం అవసరమైతే అణ్వాయుధాలు ప్రయోగించడానికి కూడా వెనకాడదని పేర్కొన్నారు.

## ’2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ

**- రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం కీలక సూచన**

**- ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం**

హైదరాబాద్ (ప్రజామంటలు):
ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సచివాలయంలో సమావేశమైంది. ఎస్సీ వర్గీకరణ, కులగణన, తదితర అంశాలపై మంత్రులు చర్చించారు. ఎస్సీ వర్గీకరణపై 1,082 వినతులు, సూచనలు వచ్చినట్లు మంత్రులు వెల్లడించారు.పంజాబ్, తమిళనాడులో ఎస్సీ వర్గీకరణను అధికారులు అధ్యయనం చేశారని, జిల్లాల్లోనూ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటును, ఏకసభ్య జ్యుడిషియల్ కమిషన్ అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటుందని, కమిషన్‌కు ఉపకులాల వారీగా ఎస్సీ ఉద్యోగుల వివరాలు ఇవ్వాలని నియామక బోర్డులను ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక సర్వే, ఓటరు గణన డిసెంబరు 9లోగా పూర్తిచేయాలని సమావేశంలో మంత్రులు నిర్ణయించారు.

## విజయనగరం ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

### పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### జిల్లా ఖ్యాతిని విస్తరించేలా చేస్తామని ప్రకటన

విజయనగరం,అక్టోబర్ 8 (ప్రజామంటలు):
విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మన వైభవాన్ని దశదిశలా చాటేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి మంత్రి శ్రీనివాస్ ఉత్సవ వేదికలను మంగళవారం పరిశీలించారు. ముందుగా విజ్జీ స్టేడియంను సందర్శించారు. నూతనంగా నిర్మితమైన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను పరిశీలించి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం కోసం 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కేటింగ్ ట్రాక్‌ను, వాలీబాల్ కోర్టును, పోటీలు నిర్వహించే క్రీడామైదానాన్ని, క్రికెట్ స్టేడియంను పరిశీలించారు. ఫ్లడ్ లైట్లు, నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేడియం నుంచి స్కేటింగ్ ట్రాక్‌కు మెట్లు నిర్మించాలని సూచించారు. కోట వెనుకభాగంలో జరుగుతున్న సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. అక్కడ లేజర్‌షో ద్వారా విజయనగరం చరిత్రను వివరించనున్నట్లు ఎంఎల్‌ఏ తెలిపారు. ఆ ప్రాంతాన్ని అందంగా, అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. అనంతరం మాన్సాస్ గ్రౌండ్‌లోని సరస్ డ్వాక్రా ఎగ్జిబిషన్ ఏర్పాట్లను పరిశీలించారు. పుష్పప్రదర్శన స్టాల్, సాంస్కఅతిక కార్యక్రమాల వేదికలను సందర్శించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది రాకుండా అక్కడ స్థలాన్ని చదునుచేసి, సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ఈనెల 10వ తేదీన ప్రారంభం కానున్న అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్) పోస్టర్లను, పాంప్లేట్లను ఈ సందర్భంగా మంత్రి ఆవిష్కరించారు. విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా, గత వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్తరాంధ్రస్థాయి క్రీడాపోటీలను విజ్జీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడా సౌకర్యాలతోపాటు, క్రీడాకారులకు వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. మైదానానికి చేరుకొనేందుకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను త్వరలో క్రీడామంత్రి చేత ప్రారంభింపజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. దాదాపు 95 శాతం నిర్మాణం పూర్తయిన ఈ ఇండోర్ స్టేడియంను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో ప్రారంభించలేకపోయిందని విమర్శించారు. జిల్లాల ఏర్పాటైన క్రీడా పాఠశాలను కడప తరలించుకుపోయినా, అప్పటి నాయకులు ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకు, క్రీడా పాఠశాలను జిల్లాకు తిరిగి రప్పిచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు, యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని మంత్రి కోరారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విజ్జీ స్టేడియంను తీర్చిదిద్ది, పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎంఎల్‌ఏ అదితి గజపతిరాజు చెప్పారు. 1985లో విజ్జీ స్టేడియంను ప్రారంభించారని, అప్పట్లోనే ఎంతో దూర దృష్టితో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు పిపిపి విధానంలో ఈ స్టేడియంను అభివృద్ధి చేసేందుకు సంకల్పించారని తెలిపారు. యువత తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొనేందుకు, పోలీస్, ఆర్మీ, రిక్రూట్‌మెంట్లకు సిద్ధం అయ్యేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదం చేస్తోందని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఎపిఈపిడిసిఎల్ ఎస్‌ఈ లక్ష్మణరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఏపిడి సావిత్రి, జిల్లా క్రీడాభివఅద్ధి అధికారి వెంకటేశ్వర్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఐవిపిరాజు, ఇతర అధికారులు, కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు

## గల్ఫ్ జీవో ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :
గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ. చిట్టిబాబు ఉన్నారు. గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. మంత్రి పొన్నం చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని డా. వినోద్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృతధన సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కోరారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు, గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి – ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం. రఘునందన్ రావు, జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా. ఎస్. హరీష్, ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్, ఇ. చిట్టిబాబు, రూప లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు.



# కాత్యాయిని దేవిగా శారదామాత



(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :
ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామ లింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం శ్రీశారదా మాత "కాత్యాయని మాత రూపధారి దారిణియై అవతరించి పూజలు అందుకున్నది. దుర్గామాత షష్టమ స్వరూపం కాత్యాయని మాతగా ప్రసిద్ధి గాంచింది. కతుడనే మహర్షి పుత్రుని పేరు కాత్యుడు. కాత్య మహర్షి గోత్రజుడే విశ్వ విఖ్యాతుడైన కాత్యాయన మహర్షి. ఈ మ హర్షి పరాంబను ఉపాసిస్తూ అనేక సంవత్సరాలు కఠోర తపస్సు ఆచరించి, పరమేశ్వరి తన సద నంలో పుత్రిగా ఆవిర్భవించాలని అభిల షించాడు. ఆయన కోరిక నెరవేరింది. మహిషాసురుని అత్యాచారాలతో తల్లిడిల్లిన భూభారాన్ని, దూరం, చేయాలని త్రిమూర్తులు తమ తమ తేజోంశాలను అర్పించి, మహిశాసుర వినాశనార్ధం ఓ దేవిని ప్రభవింప చేశారు. సర్వ ప్రథమంగా కాత్యాయన మహర్షి ఆ దేవిని ఆరాధించడం వల్ల 'కాత్యాయని'గా నామాంకిత అయింది. కాత్యాయనీ దేవి ఫలదాయిని. శ్రీకృష్ణ భగవానుని భర్తగా పొందడానికి వ్రజ గోపికలు యమునా తీరంలో ఈ దేవినే ఆరాదించారు. వ్రజ మండలంలో అధిష్ఠాత్రీదేవి రూపంలో ప్రతిష్ఠితయై భవ్య దివ్యంగా ఉంటుందీ దేవి. స్వర్ణసమ వర్ణంతో, చతుర్భుజాలతో ఉంటుంది. ఈమె దక్షిణ హస్తం పైన ఉన్నది. అభయ హస్త ముద్రలోనూ క్రింది చేయి వరముద్రలో, ఎడమ చేయిలో ఖడ్గం, క్రింది హస్తంలో పద్మమూ రాజిల్లుతుంటాయి.

**ఆరవ దిన ప్రత్యేకత**

నవరాత్రులలో ఆరవ దినానికి ప్రత్యేకత ఉంది. ఆరవ దినాన సాధకుని మనస్సు, యోగా సాధనలో అత్యంత మహత్వ పూర్ణమైన ఆజ్ఞాచక్రంలో లయమై ఉండి, సాధకుడు తన సర్వస్వాన్ని కాత్యాయనీ దేవి చరణ కమలా లలో అర్పిస్తాడు. తద్వారా ఆత్మ సమర్పణ చేసే సాధకునికి ఆ తల్లి దివ్య దర్శనం సహజంగా లభిస్తుంది. తత్ఫలితంగా అత్యంత సులువుగా ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థ ఫలలు ప్రాప్తిస్తాయి. రోగ, శోక, సంతాప, భయాదులన్నీ నాశనమై పోతాయి. దేవిని ఉపాసించే వారంతా దేవి సన్నిధిలో ఉంటూ పరమ పదాధికారులు అవుతారు.

**స్కంద మాతృమూర్తికి ప్రత్యేక పూజలు**

మంగళ వారం శారదా దేవి మందిరాన వేద పండితులు, ఋత్వికు లచే మహా సంకల్పము, పృద్వీ, కలశ, గణపతి పూజ, స్వస్తిః పుణ్యాహ వాచనము, ఋత్విక్ వరణం, అఖండ దీప స్థాపన, నవగ్రహ, వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, అంకురారోపణ, మాతృక, సర్వతోభద్ర మండల పూజలతో ప్రధాన కలశ స్థాపనలు జరిగినవి. ఇందులో భాగంగా సప్తశతీ పారాయణము, అమ్మ వారికి 'చతుషష్టి పూజ, చక్రమునకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణలు జరిగినవి. కన్యకా సువాసిని పూజలు జరిగినవి. ఈ రోజు అమ్మ వారు కాత్యాయని రూపంలో ఆకుపచ్చ రంగు వస్త్ర ధారణలో దర్శనం ఇచ్చారు. దేవస్థానం ఇఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్ శర్మ, ద్యావళ్ళ సాయి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులు ఆధ్వర్యంలో, చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొన్నారు. టిటిడి కల్యాణ మండపంలో పూజలు గావించారు. దుర్గ గాయత్రి దేవాలయం, తిమ్మాపూర్ లో ప్రతిష్ఠిత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు గావించారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష సరికాదు

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీశ్ రావు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మలేదు

**హర్యానాలో అందుకే తిరస్కరించారు**

**ఎక్స్ వేదికగా కెటిఆర్, హరీష్ స్పందన**

హైదరాబాద్,అక్టోబర్ 8 (ప్రజా మంత్రాలు) :
కాంగ్రెస్ అమలుకాని వాగ్దానాలను ప్రజలు గమనించారని అందుకే హర్యానాలో ఓడించారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు అన్నారు. హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు. 2029లో భాజపా, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని.. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది.

# కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాధలు పట్టవా!

## - వారికి ఇప్పటికీ అందని జీతాలు: కెటిఆర్

హైదరాబాద్, (ప్రజా మంటలు):



ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరుద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటుబాయె..? దసరా దగ్గరికి వచ్చింది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరుద్యోగులు.. చిన్నజీతాల కార్మికుల అవస్థలను పట్టించుకోండి..వెంటనే వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు.2029లో భాజపా, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని.. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.'గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని హరియాణా ప్రజలు విశ్వసించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఒడిశాలో ప్రభుత్వ భవనాలకు కాషాయ,ఎరుపు రంగు

## - రాష్ట్ర సర్కారు ప్రకటన

భువనేశ్వర్ (ప్రజా మంటలు) :
:ఒడిశాలోని భాజపా ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలను కాషాయం, ఎరుపు రంగుల్లోకి మార్చాలని నిర్ణయించింది. ఈమేరకు ఓ అధికార ప్రకటనను సైతం విడుదల చేసింది.'మరమ్మతులు, పునరుద్ధరణ పనుల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని కొత్త ప్రభుత్వ భవనాలకు అలాగే ప్రస్తుత ప్రభుత్వ భవనాలకు ఏకరీతిన రంగు వేయాలని నిర్ణయించాం. దీన్ని అనుసరించేందుకు ప్రభుత్వ ఆమోదాన్ని తెలియజేయాలని కోరాం' అని ప్రజాపనుల శాఖ స్పెషల్ సెక్రటరీ లక్ష్మీకాంత పాడి పేర్కొన్నారు. ఇక, భవనాల బయటి గోడలకు ఎరుపురంగు అంచులతో కాషాయం రంగు వేయనున్నట్లు అందులో వెల్లడించారు. వర్షాకాలం అనంతరం ఈ పెయింటింగ్ పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈమేరకు వివిధ విభాగాల ఇంజినీర్లకు సైతం లేఖలు అందజేశారు. వివిధ శాఖలతో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వ భవనాలకు ఏకరూప రంగు ఖరారు చేసినట్లు రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ సైతం విలేకరులతో వెల్లడించారు.

# కనికరం లేని కొడుకులు..

- తల్లిని నిరాదరిస్తున్న 5గురు కొడుకులు
- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించిన వృద్ధురాలు

జగిత్యాల అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



జగిత్యాల పట్టణములో గాంధీనగర్ కు చెందిన బొల్లారపు నర్సమ్మ( 80) అనే వృద్ధురాలికి 5గురు కొడుకులున్నా వారు నిరాదరిస్తూ పోషణ, వైద్య ఖర్చులు పెట్టక పోవడంతో ఆనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితిలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌ను ఆశ్రయించింది. సత్తయ్యఅనే కొడుకు తాను ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్ గా పని చేస్తూ జీవాణాదారం కోసం కూడబెట్టుకున్న రూ.5 లక్షలను కొట్టి తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఇవ్వడం లేదని, ఇవ్వమంటే కొట్టుతూ చంపు తానని బెదిరిస్తున్నాడని,పోలీసు స్టేషన్ కి వెళ్ళితే ఎలాంటి చర్యలు ఆ కొడుకు పై తీసుకోవడం లేదని ,ఆ కోడలు సైతం వేధింపులకు గురి చేస్తోందని రోదిస్తూ చెప్పడంతో హరి ఆశోక్ కుమార్ వివిధ వృత్తి పనులతో జీవిస్తున్న ఆ కొడుకులతో ఫోన్ ద్వారా ప్రశ్నిస్తే స్పందించలేదు. ఈ నేపథ్యంలో ఆ వృద్ధురాలిని ఆర్డీవో పరిపాలనా అధికార తఫజుల్ హుస్సేన్ వద్దకు తీసుకెళ్లి వయో వృద్ధుల రక్షణ చట్టం కింద కేసు దాఖలు చేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్,కండ్లే గంగాధర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కెనడాలో బతుకమ్మ వేడుకలు

## ఖండాంతరాలు దాటిన తెలుగు ఖ్యాతి





హైదరాబాద్ అక్టోబర్ 08 (ప్రజా మంత్రాలు) :
కెనడా టొరంటో లో తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ, దసరా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ (టి సి ఏ ) ఆధ్వర్యంలో టొరంటో-కెనడా నగరంలోని తెలంగాణ ప్రాంత వాసులు బతుకమ్మ సంబరాలను అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో 2500కు పైగా తెలంగాణ వాసులు స్థానిక లింకన్ అలెగ్జాండర్ సెకండరీ స్కూల్ - మిస్సిసాగా లో పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు. ఈ సంవత్సరం విశేష స్పందనతో అనూహ్య విధంగా బతుకమ్మలను తీసుకువచ్చి టొరంటో తెలంగాణ ప్రజలు బతుకమ్మలపై వారికి ఉన్న భక్తిని చాటుకున్నారు మరియు పలు వంటకాలతో పాట్ లాక్ విందు భోజనం సమకూర్చారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు బతుకమ్మ సంబరాలపై వారికి ఉన్న భక్తిశ్రద్ధలను కొనియాడారు. తెలంగాణ కెనడా సంఘం ఈ సందర్భంగా వారి అధికారిక తెలుగు పత్రిక %ుజూ% బతుకమ్మ సంచికను శ్రీమతి గుప్తేశ్వరి వాసుపిల్లి గారు ఆవిష్కరించి ముందుగా పాలకామండలి ఆడపడుచులకు అందజేశారు. ఈ సంబరాలలో బతుకమ్మ ఆట సుమారు 5 గంటలు ఏకధాటిగా ఆట పాటలతో చివరగా పోయిరావమ్మ గౌరమ్మ పాటతో ఊరేగిపుంగా వెళ్లి నిమజ్జనం చేశారు. తరువాత సత్తుపిండి, నువ్వులపిండి, పల్లీలపిండి ప్రసాదం పంపిణి చేసారు.

ఈ సంవత్సరం బతుకమ్మలలో అత్యుత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకి విభూతి ఫ్యాబ్ స్టూడియోస్ వారు మరియు తెలంగాణ కెనడా అసోసియేషన్ వారు బహుమతులను అందజేశారు. బతుకమ్మ పండుగకి విచ్చేసిన వారికి రాఫెల్ డ్రా నిర్వహించి గెలిచిన వారికి ఒక గ్రాము బంగారం బహుమతిగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం, కార్యదర్శి శంతన్ నేరళ్లపల్లి, సంయుక్త కార్యదర్శి రాజేష్ అర్ర , సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి స్ఫూర్తి కొప్పు, కోశాధికారి వేణుగోపాల్ ఏళ్ల, సంయుక్త కోశాధికారి రాహుల్ బాలనేని, డైరెక్టర్లు - శంకర్ భరద్వాజ పోపూరి, ప్రణీత్ పాలడుగు, శ్రీమతి శ్రీరంజని కందూరి, ప్రవీణ్ కుమార్ సామల ధర్మకర్తల మండలి చైర్మన్ నవీన్ ఆకుల, వ్యవస్థాపక కమిటీ చైర్మన్ అతిక్ పాషా గారు, వ్యవస్థాపక సభ్యులు - హరి రావుల్, దేవేందర్ రెడ్డి గుజ్జుల, కోటేశ్వర రావు చిత్తలూరి, సంతోష్ గజవాడ, ప్రకాష్ చిట్యాల, కలీముద్దీన్ మొహమ్మద్, శ్రీనివాస తిరునగరి, అఖిలేష్ బెజ్జంకి, రాజేశ్వర్ ఈధ, వేణుగోపాల్ రోకండ్ల, విజయ్ కుమార్ తిరుమలపురం పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా పూర్తి చేసినందుకు సహకరించిన టొరంటో తెలుగు ప్రజల్ని అభినందించారు మరియు స్వచ్ఛంద స్వచ్ఛంద సేవకులను, గవర్నింగ్ బోర్డ్ సహకారాలని ఎంతో కొనియాడారు. చివరగా తెలంగాణ కెనడా అసోసియేషన్ స్పాన్సర్లకు మరియు డిన్నర్ పాట్ లాక్ స్పాన్సర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

వేలేర్ అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



వేలేరు మండలం, పీచరగ్రామంలో మరణించిన మోతె రాములు కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొయ్యడ మహేందర్ రూ.3,000 లు ఆర్థిక సహాయం అందించారు. పీచర లోని మృతిని ఇంటిని సందర్శించి, మరణించిన రాములు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మండల అధికార ప్రతినిది మారబోయిన రాజు గౌడ్, కొయ్యడ యాదయ్య, జెరూపోతుల జగన్,మరిజె ప్రసాద్ ,కొయ్యడ రాజమౌళి కొయ్యడరమేష్,ఈడబోయిన నవీన్, ఒద్దుల శ్రీకాంత్, కర్రెల్లి సంపత్,పార్టీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ అవగాహన సిడి ఆవిష్కరించిన ఏసిపి

## సాహితి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించిన ఏసిపి శ్రీనివాస్

హుజురాబాద్ అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆద్వర్యంలో, మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ చేతుల మీదుగా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుష్ ల నిర్వహణలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డ లారా దేశాన్ని కాపాడే పౌరులారా " అనే పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎసిపి శ్రీనివాస్ జి అభినందించారు, భవిష్యత్తులో సమాజ చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవీన్ పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మిర్యాల రమేష్

జనగామ అక్టోబర్ 8 (ప్రజామంటలు) :



పి ఆర్ టి యు టి ఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గంలో జనగామ జిల్లా కేంద్రం ధర్మకంచ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా ( హిందీ ) పనిచేస్తున్న మిర్యాల రమేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమితుల య్యారు. రాష్ట్ర కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులుకొల్ల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి,జనగామ మండల అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాసు ప్రధాన కార్యదర్శి ఎండి జలీల్ ధన్యవాదాలు తెలిపి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ నిబద్ధతగల ప్రాథమిక సభ్యులందరికీ సంఘం తప్పనిసరిగా సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమితులైన నా నియామకమే అందుకు నిదర్శనమన్నారు.

# దళిత బంధు నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి కి లేఖ

## - జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్

జమ్మికుంట అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



హుజరాబాద్ నియోజకవర్గం రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ .శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ, గత రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం చేశారు. అందులో భాగంగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించారని వారు గుర్తు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే 10 లక్షల రూపాయలు మొత్తం నిధులు కేటాయించారు మిగతా కొంతమంది దళిత కుటుంబాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే వారికి చెందాయని వారు గుర్తు చేశారు. మిగతా ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా దళిత కుటుంబాలు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన వారికి న్యాయం జరిగే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కుటుంబాలు 5 లక్షల రూపాయలతో అనేక వ్యాపారాలు కొనసాగిస్తున్నారని వాటి మూలంగా ఎక్కువ మొత్తంలో ఆదాయం రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు కుటుంబాలు రెండవ విడత నిధులను విడుదల చేయవలసిందిగా అనేకసార్లు రాస్తారోక అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండోవ విడత దళిత బందును వెంటనే విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

# పి ఆర్ టి య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చిన్నయ్య

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



హైదరాబాద్ లో జరిగిన పి ఆర్ టి యు, టి.ఎస్ 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో 2024-2026 రెండు సంవత్సరాలకు గాను రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం మండలం లోని ప్రాథమికొన్నత పాఠశాల కోమటి కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం ఉపాధ్యాయులు బొమ్మేన చిన్నయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు పి ఆర్ టి యు, టి ఎస్. మండల అధ్యక్షులు అశోక్, ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్ రావ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వీరిని పలువురు ఉపాధ్యాయులు అభినందించినారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఇర్రి అహల్య, ఎండి షబానా

జనగామ అక్టోబర్ 08 (ప్రజామంటలు) :





అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభలు జనగామ పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈసందర్భంగా 17 మందితో నూతన కమిటి ఎర్పాటు చేశారు.అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య ఎండి షబానా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులు పందిళ్ళ కళ్యాణి మోకు భవాని సౌందర్య ఉపాధ్యక్షులు పి నిర్మల సిహెచ్ శ్రీలత కమిటీ సభ్యులు బి అంజమ్మ ఎర్ర అనిత రాములమ్మ రాపర్తి రజిత జంధ్యాల కావ్య కర్రె మమత బండ రమాదేవి నాగిళ్ల రమ నక్క పూలమ్మ గుర్రాల మంగమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# నవదుర్గ సేవ సమితి దుర్గా భావానికి ఎమ్మెల్యే పూజలు

జగిత్యాల అక్టోబర్ 08 (ప్రజామంటలు) :



జగిత్యాల పట్టణ గోవింద్ పల్లి నవ దుర్గా నగర్ లో నవ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై దుర్గా భవాని మాత కు ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . అనంతరం నవదుర్గ సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే ,మున్సిపల్ చైర్పర్సన్ ని శాలువాతో సత్కరించారు. వెంట కౌన్సిలర్ లు కోలగని ప్రేమలత సత్యం, కూసరి అనిల్,సుమన్ రావు,నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) సర్వేను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అక్టోబర్ 08 (ప్రజామంటలు) :

మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కుడా (%ఖఖణూ%) పరిధిలోని చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్ మండలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే ప్రక్రియపై తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, రెవెన్యూ, నీటి పారుదల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుడా (%ఖఖణూ%) పరిధిలోని ఈ మూడు మండలాల (చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్) ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు మొత్తం (7433) వచ్చాయని, ఇందులో భాగంగా (633) సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన (6800) పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని, గ్రామాలు, మండలాల వారీగా ట్రాకింగ్ షీట్ ఏర్పాటు చేసుకోవాలని, మండల స్థాయిలో యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, సర్వే నంబర్ ల వారీగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈడీఎం గౌతమ్ రెడ్డి, మూడు మండలాల తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడే కలెక్టరేట్ లో బతుకమ్మ సంబురాలు

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అక్టోబర్ 08 (ప్రజామంటలు) :

జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 9న సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొనాలని, వివిధ శాఖల వారీగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

ఎల్కతుర్తి అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :





హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని టీబీ హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్ అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వరంగల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి అక్టోబర్ 31 వరకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం లో చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం లక్షర్ బజార్, హనుమకొండ లో వైద్య శిబిరం నందు డాక్టర్ గీత గారి అధ్యక్షతన ఆశా వర్కర్లు, సూపర్వైజర్లకు మరియు ప్రజలకు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు.

ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నపుడే హెచ్ఐవి ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే ఆకర్షణలలో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గం అన్నారు. పెళ్లికి ముందు శృంగారంలో పాల్గొనడం ద్వారా సుఖవ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, వ్యాధి ఉన్నవాళ్ళతో కలసి తిన్నా ఉన్నా సోకదన్నారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి తెలిపారు. అలాగే ఈ వ్యాధిపై అనుమానాలు ఉన్నవాళు ్ళ టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో %ూాఖ ా=ఔ% ఎస్ ఎస్ కె ఒ ఆర్ డబ్ల్యూ రాజేంద్రప్రసాద్, సూపర్వైజర్ రాజేష్, బదురున్నిస తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా మాతకు మహిళలచే కుంకుమ పూజ

హన్మకొండ అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



హన్మకొండ బస్టాండ్ రోడ్ లో ఆకుల వాడ మహిళ లచే ప్రతిష్ఠ చేయబడిన దుర్గా మాత నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు మంగళవారం అర్చకులు సునీల్ శర్మ మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నీలారపు శ్రీదేవి గందే కమల ఆకుల అనురాధ దేవులపల్లి లలిత ఆకుల అనిత నీలారపు వాణి సల్లా పద్మ బిందు తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ భవన్ లో 13న అలాయి బలాయి

## - అదే రోజు శ్రీసత్యనారాయణ స్వామి వత్రం, వివాహ పరిచయ వేధిక

సికింద్రాబాద్ అక్టోబర్ 08 ( ప్రజామంటలు) :



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ న్యూ బోయిగూడ ముదిరాజ్ భవన్ లో ఈనెల 13న ఉదయం 11 గంటలకు దసరా సమ్మేళనం అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలిండియా ముదిరాజ్ సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అద్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ముదిరాజ్ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశం హాజరయ్యే ఈ కార్యక్రమం సందర్భంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం, వివాహ పరిచయ వేధిక కార్యక్రమాలను కూడ నిర్వహిస్తున్నామన్నారు. ముదిరాజ్ సోదరులు ఈ కార్యక్రమాలనకు హాజరై విజయవంతం చేయాలని పొట్లకాయల వెంకటేశ్వర్లు, సంఘ నాయకులు గొడుగు ఆంజనేయులు, మంద శ్రీనివాస్, దివాకర్, గోవింద రాములు, తోట సురేందర్ లు కోరారు.

# ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు..

ఎల్కతుర్తి అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :





ఎల్కతుర్తి మండలంలోని మాజీ ఎంపీటీసీ తాజా మండల్ ప్రెసిడెంట్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలసి కేకు కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఇందులో పాల్గొన్నవారు మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ సంతాజి శనిగరపు వెంకటేష్ గోలి రాజేశ్వరరావు సీనియర్ నాయకులు పాక రమేష్ గొడిశాల రాజు శ్రీపతి సదానందం తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# అమ్మమ్మ ఇంటికి వెళ్తానన్న కొడుకు తిరిగి రాలేదు

## - చిలకలగూడ పీఎస్ పరిధి లో యువకుడి మిస్సింగ్

సికింద్రాబాద్, అక్టోబర్ 08 ( ప్రజామంటలు) :



చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు మిస్సింగ్ అయ్యాడు. ఎస్.ఐ సబిత తెలిపిన వివరాల ప్రకారం...సీతాఫల్మండి డివిజన్ మేడిబావికి చెందిన ఆర్.కవిత ఈనెల 5 న షాద్నగర్ వెళ్ళగా, కొడుకు ఆర్.కిషోర్ (24) ఒంటరిగా ఇంటి వద్దే ఉన్నాడు. మద్యాహ్నం తల్లికి ఫోన్ చేసి తాను హన్మకొండ లోని అమ్మమ్మ ఇంటికి వెళుతున్నానని చెప్పాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన కవిత కుమారుడికి ఫోన్ చేయగా, లిఫ్ట్ చేయలేదు. తిరిగి రాత్రి ఫోన్ లిఫ్ట్ చేసి తాను జనగాం లో ఉన్నానని రేపు ఉదయం ఇంటికి వస్తానని చెప్పాడు. కాని ఇంతవరకు తన కుమారుడు కిషోర్ ఇంటికి రాలేదని, తెలిసిన అన్ని చోట్ల వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదంటూ కవిత చిలకలగూడ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సబిత తెలిపారు. ఫొటోలోని యువకుడి ఆచూకీ తెలిసిన వారు తమకు తెలపాలని ఎస్.ఐ కోరారు.

# బన్సీలాల్ పేటలో అధ్వాన్నంగా పారిశుద్ద్యం

## - మెయిన్ రోడ్డుపైనే చెత్త నిల్వలు

## -దోమలు, దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు

సికింద్రాబాద్ అక్టోబర్ 08 ( ప్రజామంటలు ) :




బన్సీలాల్ పేట డివిజన్ లో పారిశుద్ద్యం అధ్వాన్నంగా మారింది. సంబందిత జీహెచ్ఎమ్సీ అధికారుల నిర్లక్ష్యంతో డివిజన్ లోని ప్రధాన రహదారులు చెత్తకుప్పలతో నిండిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.జబ్బర్ కాంప్లెక్స్ నుంచి గాంధీనగర్ కు వెళ్ళే మెయిన్ రోడ్డుపైనే చెత్త నిల్వలు పెరిగిపోయి, దోమలు, దుర్వాసన పెరగి పోయాయని, దాంతో తాము అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెత్తకుప్పల వద్దనే కొందరు మూత్రవిసర్జన చేస్తుండటంతో దుర్వాసన భరించేలేకపోతున్నామన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఇక్కడ చెత్త వేయవద్దంటూ ఒక బ్యానర్ కట్టి చేతులు దులుపుకున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# నవదుర్గ భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నవ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న కటారి

గొల్లపల్లి అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



గొల్లపల్లి మండల కేంద్రంలో నవదుర్గ అమ్మవారి నీ దర్శించుకొన్న కటారి చంద్రశేఖర రావు వారిని కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదం, శేష వస్త్రం అందజేశారు నవ దుర్గ భక్తులు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కటారి చంద్రశేఖర రావు తన వంతుగా నవ దుర్గా సేవాసమితి 5016 రూ అందజేశారు ఈ కార్యక్రమంలో భవాని మాత దీక్ష పరులు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :

హత్యాయత్నానికి పాల్పడిన బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపులాపూర్ కు చెందిన రొండి మాణిక్యం అనే నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ కె. ప్రసాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి తీర్పు వెల్లడించారు. బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపుల పూర్ కి చెందిన రవీందర్ అతని తమ్ముడైన మాణిక్యం యొక్క పిల్లలు మరియు భార్యకు ఆరోగ్య పరిస్థితిలో బాగా ఉండకపోవడానికి కారణం రవీందర్ యొక్క భార్య మంత్రాలు చేయడం వల్లనే అని నమ్మిన మాణిక్యం తరచు రవీందర్ తో గొడవలు జరుగుతూ ఉండేవి ఈ యొక్క గొడవలను మనసులో పెట్టుకొని మాణిక్యం రవీందర్ యొక్క భార్యపై కత్తితో దాడి చేయడం జరిగింది. రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. కేసు విచారణలో భాగంగా ఈరోజున జడ్జి సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు రొండి మాణిక్యం కు 2 సంవత్సరాలు జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించారు. జరిమానా కట్టలేని పరిస్థితిలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.కేస్ లో అడిషనల్ పి పి గా సాయిళ్ళ మురళి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సై లు మధుకర్, రవీందర్, సి ఎం ఎస్ ఎస్ ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ లు శ్రీధర్,కిరణ్ లు నిందితుని కి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేసు లో నిందితుడు కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# హబ్సి పూర్,సంఘం పల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్ అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :

హబ్సి పూర్,సంఘం పల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, హబ్సి పూర్ గ్రామ పంచాయతీ స్థల దాత సుధాకర్ రెడ్డిని ఎమ్మెల్యే సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో గ్రామ పంచాయతీ ద్వారానే ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు భాధ్యత తో పని చేయాలి..ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. బీసీ కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. స్పెషల్ ఆఫీసర్ పాలన సర్పంచ్ పాలన ను మరిపించేలా ఉండాలన్నారు. పల్లెల్లో పారిశుద్యానికి పెద్ద పీట వేయాలి. సేవ చేయటానికి ఎల్లలు లేవు. రేవంత్ రెడ్డి సారధ్యంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానాని, నూతన రేషన్ కార్డులు జారీ,సన్న బియ్యం పంపిణీ,రుణ మాఫీ అన్ని అమలు చేస్తానాని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ లు సందీప్ రావు,మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు రాజేశ్వర రెడ్డి,మల్లమ్మ మల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ రమేష్,అంజన్న, ఎం ఆర్ ఓ శ్రీనివాస్,డి ఈ మిలింద్,ఎంపిడిఓ రమాదేవి, ఎం పి ఓ రవి బాబు, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,సురేందర్ రావు,కౌన్సిలర్ నారాయణ రెడ్డి, నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,మోహన్ రెడ్డి,మహేశ్వర్ రావు, ,అంజన్న,భూమన్న,దామోదర్ రెడ్డి,చెరుకు జాన్, గొడిసెల గంగాధర్,రాజేశ్వర్ రెడ్డి,పరశురాం గౌడ్, చిర్ర నరేష్,రౌతు గంగాధర్,,గాదెశ్రీనివాస్,మహేష్,సునీల్,శ్రీరామ్ భిక్షపతి,వంశి, మోహన్,తిరుపతి,సత్యనారాయణ రావు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,మాజీ ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిదులు, నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.









## జూనియర్ సివిల్ కోర్టు ఏ జి పిగా గోనె రాజేష్ ఖన్నా

కోరుట్ల అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :



కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గోనె రాజేష్ ఖన్నాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన రాజేష్ కన్నా 2008లో న్యాయవాది వృత్తిలో ప్రవేశించి, పలు సివిల్ క్రిమినల్ కేసులు వాదించారు. తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, లీగల్ ఇంచార్జ్ కస్తూరి రమేష్, మండల అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోరుట్లలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం



కోరుట్ల అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కమీషనర్ బట్టు తిరుపతి మరియు మెప్మా ఏవో శ్రీనివాస్ గార్లు ప్రారంభించారు.చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య మాట్లాడుతూ ఇలాంటి ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ జిల్లాలోనే మొదటిది కోరుట్లలో ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్, నాయకులు, ప్రజా ప్రతినిధులు,ఆర్పీలు, మెప్మా సిబ్బంది ,మునిసిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.



## దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 08 (ప్రజా మంటలు) :
కోరుట్ల నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని గాంధీ రోడ్ లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రంజిత్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వహించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, చిట్మిల్లి రంజిత్ గుప్తా, ఎంబేరి సత్యనారాయణ, అల్లాడి శ్రీనివాస్, తెడ్డు విజయ్, తునికి సాయి, నేతి శ్రీనివాస్, రాజకిషన్ జాగిలం, భాస్కర్ మేదరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బురఖాతో ఆస్పత్రిలోకి యువకుడు పట్టుకుని పోలీసులకు అప్పగింత

పల్నాడు,అక్టోబర్ 8(ప్రజా మంటలు) : క్రోసూరులో ఓ యువకుడు బురఖా ధరించి ప్రభుత్వ ఆస్పత్రిలోకి ప్రవేశించడం స్థానికంగా కలకలం రేపింది. బురఖా ధరించిన ఓ అగంతకుడు క్రోసూరు పీహెచ్‌సీ వద్దకు వచ్చాడు. అక్కడ్నుంచి మెల్లిగా లోపలికి ప్రవేశించి మీటింగ్ హాల్‌లోకి వెళ్లే ప్రయత్నం చేశాడు. అయితే అక్కడే ఉన్న స్థానికులు, ఆస్పత్రి సిబ్బందికి అతని ప్రవర్తన వింతగా అనిపించింది. దీంతో అగంతకుడిని ఫాలో అయ్యారు. అతని నడక, వేషధారణ తేడాగా అనిపించడంతో పలకరించే ప్రయత్నం చేశారు. ఎవరు మీరు, మీటింగ్ హాల్‌లోకి ఎందుకు వెళు తున్నారంటూ ప్రశ్నించారు. సమాధానం చెప్పకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశాడు. ఆస్పత్రి సిబ్బంది, రోగుల బంధువులు అతణ్ని నిలువరించారు. అతను మాట్లాడకపోవడంతో కొందరు మహిళల చేత ముఖానికి ఉన్న వస్త్రాన్ని తొలగించారు. దీంతో అతను మగాడిగా తెలిపోయింది. వెంటనే అతని పారిపోకుండా పలువురు యువకులు గట్టిగా పట్టుకున్నారు. అనంతరం అందరూ కలిసి అతణ్ని ఆస్పత్రిలోని ఓ గదిలో పెట్టి గడియ పెట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు నిందితుణ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అగంతకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు ఎవరు, ఎందుకు బురఖా ధరించి ఆస్పత్రిలోకి వెళ్లాడు, ఎవరిపైనైనా దాడి చేసేందుకు కుట్ర పన్నాడా లేక మరేదైనా విషయం ఉందా అంటూ పలు కోణాల్లో విచారణ చేస్తున్నారు.

# అర్బన్ ఫారెస్ట్ పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల అక్టోబర్ 8( ప్రజా మంటలు)









అర్బన్ మండల అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమం లో భాగంగా 2కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంబారిపేట్ గ్రామానికి టిటిడి భజన మందిరానికి నిదులు మంజూరు కాగా స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యం తో నగర్ వన్ కార్యక్రమం లో భాగంగా ప్రజల ఆహ్లాదం కోసం అర్బన్ పార్క్ పట్టణానికి 2కిమి దూరం లో ఉన్న అంబారీ పెట్ దగ్గర అర్బన్ పార్క్ ను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు.ఫారెస్ట్ లో చెరువు ను ఏర్పాటు చేసి, వేసవిలో సైతం జలకళ ఉండేలా సోలార్ బోర్ పంప్ ఏర్పాటు చేయటం జరిగింది.

**చెరువులో లోటస్ పార్క్ ఏర్పాటు..**
కూర్చోడానికి గజిబో కుర్చీలు,బెంచి లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.వాచ్ టవర్ ఏర్పాటు చేయటం జరిగింది.ఫారెస్ట్ మొత్తం మారియు జగిత్యాల పట్టణం చుట్టూ గ్రామాలు కూడా కనిపిస్తాయి వాచ్ టవర్ ద్వారా కనువిందు చేస్తాయనిప్రజలు కుటుంబం తో సహా వచ్చే విధంగా అర్బన్ పార్క్.పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన సామగ్రి నీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.జగిత్యాల పట్టణంలో 1 లక్ష పైగా జనాభా నివసిస్తున్నారు.ప్రజలు ఆహ్లాద వాతావరణం కోసం చూస్తున్నారు.ప్రజలు కాంక్రీట్ జంగిల్ నుండి జంగల్ కు వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నారు. అర్బన్ ఫారెస్ట్ లో బయో టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలల పిల్లలు కూడా ఇక్కడి వచ్చి పిక్నిక్ స్పాట్ గా చేస్తాం.
ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రవి ప్రసాద్, ఎం పి డి ఓ రమాదేవి, ఎం పి ఓ వాసవి, ఎఫ్ ఆర్ ఓ పద్మ రావు, డి ఆర్ ఓ అరుణ్,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,గొడిసెల గంగాధర్,బోనగిరి నారాయణ,కరుణాకర్,తక్కురిమల్లేష్,శంకరయ్య,గంగారెడ్డి,బక్కన్న,ఆది మల్లేష్, వెంకన్న, తిరుపతి, లక్ష్మణ్, రమేష్, వెంకటేష్, కార్యదర్శి రమేష్, నాయకులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం (ఖరీఫ్)సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అక్టోబర్ 08 (ప్రజామంటలు) :
వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రైజ్వాన్ బాషా వానాకాలం (ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు
కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని, ఇందులో దాదాపుగా 55 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు వివరించారు. అలాగే జిల్లాలో 180 దొడ్డు రకం, 116 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు
ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి %జీచీ(జ% - కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి %జీచీ(రా% - సన్నాలు) 1, 2, 3, 4.... అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు
ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.
సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు, చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, డీఎం సిఎస్ హాతీరాం, ఇతర సంబంధిత అధికారులు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల అధికారి విద్యో సమావేశం



జగిత్యాల అక్టోబర్ 008 (ప్రజా మంటలు) :
రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్-ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉందని, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు.
ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.
ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.
నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులుతమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు.
ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి అదనపు కలెక్టర్ రాంబాబు, తహసీల్దార్ లు ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

### శాకాంబరీగా దర్శనమిచ్చిన జయదుర్గా మాత

జగిత్యాల అక్టోబర్ 8
( ప్రజా మంటలు)



జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శాకాంబరీ దేవి అలంకరణలో ఆరవ రోజు మంగళవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పం నవగ్రహ కలశాలకు మాతలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## అపమరణకు గురైన శిశువు కథ సుఖాంతం

### కిడ్నాపర్‌ను పట్టుకున్న పోలీసులు

గుంటూరు,అక్టోబర్ 8 (ప్రజా మంటలు):
గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం అర్ధరాత్రి అపహరణకు గురైన నవజాత శిశువు కథ సుఖాంతం అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు రూరల్ మండలం గోరంట్లకు చెందిన షేక్ నసీమాకి అనే గర్భిణి జీజీహెచ్‌లో ప్రసవించింది. ఆమెకు పండంగి మగ బిడ్డ పుట్టాడు. అయితే అర్ధరాత్రి సమయంలో వారి వద్దకు వచ్చిన ఓ మహిళ మాటలు కలిపింది. తన భర్తకు ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రిలో చేరినట్లు చెప్పింది. తాము పక్క గదిలోనే ఉంటున్నామని నమ్మించింది. మెల్లిగా ఆమె మాటలు నమ్మేలా చేసింది. అనంతరం తన భర్తకు చిన్నారిని చూపించి మళ్లీ తీసుకువస్తానని చెప్పి బాలింత వద్ద నుంచి బిడ్డను తీసుకెళ్లిపోయింది. అనంతరం అటు నుంచి అటే వెళ్లిపోయింది. మరో ఇద్దరు యువకులు సైతం ఆమెతోపాటు ఆటోలో ఎక్కి వెళ్లిపోయారు. ఇది గమనించిన చిన్నారి కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రి సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితురాలు సత్తెనపల్లికి చెందిన శిరీషగా గుర్తించారు. మహిళతోపాటు ఆమెకు సహకరించిన ప్రేమరాజు అనే వ్యక్తిని పల్నాడు జిల్లా క్రోసూరులో పసికందుతో సహా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారిని తల్లిదండ్రుల వద్దకు తరలించారు. అయితే చిన్నారిని విక్రయించేందుకే అపహరించినట్లు పోలీసులు తెలిపారు. బాలుడు అదృశ్యమైన రెండ్రోజుల వ్యవధిలోనే కేసును ఛేదించడంపై పలువురు పోలీసులను అభినందిస్తున్నారు.

## ఢిల్లీలో కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ

### విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, అమరావతి ఔటర్‌పై చర్చలు

న్యూఢిల్లీ,అక్టోబర్ 8 (ప్రజా మంటలు):
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటన రెండో రోజు బిజీగా కొనసాగింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, హర్‌దీప్‌సింగ్ పూరీలతో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. రెండు రోజుల దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు.. తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. దిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీలు భరత్, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com